క్లుప్తంగా

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి సీఐ, ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం ఎన్నికలపై ప్రజలకు సీఐ అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

బేతంచెర్ల: యువత సమాజసేవలో భాగస్వాములు కావాలని మండల ఖాజీ నూర్ అహ్మద్, ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని షాదీఖానా భవనంలో బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సద్దామ్, షేక్షా, అక్తాబ్, దస్తగిరి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సామూహిక ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించారు. 72 మంది చిన్నారులకు వడుగుల కార్యక్రమం నిర్వహించి, నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ముస్లిం సోదరులు వన్నూర్ సాహెబ్, వలీబాషా, అబ్దుల్ సుబహాన్, మహబూబ్ వలీ, సికిందర్, మాబుసా పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

బేతంచెర్ల: ప్రతి ఒక్క విద్యార్థి మీ తల్లి దండ్రుల ఆకాంక్షల మేరకు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యం వైపు పయనించాలని ఎంఈఓ సోమశేఖర్, వాసవీ క్లబ్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బళ్లాని సూర్య, రీజనల్ చైర్ పర్సన్ ధనుంజయ అన్నారు. మంగళవారం స్థానిక అమ్మవారిశాలలో వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుప్త, రమణ, కోశాధికారి సురేంద్ర ఆధ్వర్యంలో మండలంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మధు పావని, సోపియా, హర్షిత, ఉశాశ్రీ, మౌనిక, విజేయంద్ర, షాలీజహా, మమత, ఎల్ల క్రిష్ణ, జ్యోతి, షర్మిలాబీని సన్మానించి ప్రతిభా పురస్కారాలు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం



ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

ప్యాపిలి: వైఎస్సార్‌సీపీ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని.. మరోసారి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ మద్దయ్య ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి బుగ్గనను గెలిపించాలని కోరారు.

విద్యార్థులకు సన్మానం

ప్యాపిలి: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. వీరిలో పీఆర్‌పల్లె పాఠశాలకు చెందిన అమృత, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన రియాశ్రీ, అఖిల, మీనాకుమారి, శ్రీజ, రాచర్ల పాఠశాలకు చెందిన శ్రావణిబాయ్ ఉన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామరెడ్డి, ఎంపీపీ గోకుల్ లక్ష్మీ, ఎంపీడీఓ సాయి మనోహర్, ఎంఈఓ వెంకటేశ్ నాయక్ వారిని అభినందించారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

ప్యాపిలి: అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామరెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గోకుల లక్ష్మీ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వివిధశాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించారు. 3 నెలల కాలంలో తమ శాఖలకు సంబంధించి జరిగిన కార్యక్రమాల గురించి వివరించారు.

సన్మానం

బనగానపల్లె రూరల్ : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన జడ్జి కిశోర్‌కుమార్‌ను బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఇన్‌చార్జ్ జడ్జి అబ్దుల్‌రహీమాన్ హాజరయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, సెక్రటరీ జెమ్స్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

డోన్ టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేసి మంగళవారం పదవీ విరమణ చేసిన మేఘవర్ణుడును తోటి ఉద్యోగులు, అధికారులు సన్మానించారు. డిపో మేనేజర్ శశిభూషన్, ఈయూ రీజనల్ సెక్రెటరీ ఏవీ రెడ్డి, డిపో సెక్రటరీ ఐవీఆర్‌రెడ్డి, రమణా రెడ్డి, మౌలాలి పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో డోన్ విద్యార్థుల ప్రతిభ

డోన్ టౌన్ : మార్చి 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో జరిగిన చెస్ పోటీల్లో డోన్ విద్యార్థి పూరు హర్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి 1400 నుంచి 1599 రేటింగ్ విభాగంలో ద్వితీయస్థానం సాధించారు. నిర్వాహకులు పూరు హర్షిత్‌కు ప్రశంసా పత్రంతో పాటు రూ.15వేల నగదు బహుమతిని అందించారు. హర్షిత్ 10రౌండ్‌లకు గాను 7రౌండ్‌లు సాధించి బహుమతిని అందుకున్నారు.

'కోట్ల' డోన్‌కు చేసిందేమీ లేదు!

- గొప్పలు చెప్పుకునేందుకే యాభైఏళ్ల రాజకీయ చరిత్ర
- గత్యంతరం లేకనే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి డోన్ నుంచి పోటీ
- ఓటమి భయంతోనే పసలేని విమర్శలు
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ : యాభైఏళ్ల రాజకీయ చరిత్ర అని గొప్పలు చెప్పుకునేందుకే తప్పా టీడీపీ డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆయన కుటుంబీకులు డోన్‌కు చేసిందేమీ లేదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని కొత్తపల్లె, సీసంగుంతల, ఉంగరానిగుండ్ల గ్రామాలలో మంగళవారం మంత్రి బుగ్గన ఎన్నిక ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో కోట్లతోపాటు ఆయన కుటుంబీకులు చేస్తున్న అసత్యారోపణపై మంత్రి బుగ్గన ఘాటుగా స్పందించారు. డోన్ ప్రజలు ఆదరిస్తే ఉన్నత పదవులు అనుభవించడం తప్పా ప్రజలకు గుర్తుండిపోయే ఒక్క మంచి పనైనా చేశారా అని నిలదీశారు. ఎంపీగా, కేంద్ర రైల్వే సహాయ మంత్రి పదవులు అనుభవించడం... గొప్పలు చెప్పించుకోవడంతో సరిపెట్టుకోవడంతప్పా కర్నూలు జిల్లాకో డోన్‌కో కనీసం ఒక చిన్న ప్రభుత్వ రంగ సంస్థనైనా తీసుకురాగలిగారా అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లా ఆలూరు, ఎమ్మిగనూరు, ఆదోని లాంటి చోట్ల నుంచి టికెట్లు అడిగితే తిరస్కరించిన చంద్రబాబు చివరకు డోన్‌లో పోటీచేయాలని చెబితే గత్యంతరం లేక పోటీచేస్తున్నది వాస్తవం కాదా అని కోట్లను ప్రశ్నించారు. తనకు డోన్ నుండి పోటీ చేయడం ఇష్టం లేదని పలుమార్లు కోట్ల ప్రకటించడాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఓటమి భయంతోనే పసలేని ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైనా హుందాగా వ్యవహరించాలని సూచించారు.

మంచినీటి సరఫరా మీ ఘన కార్యమా?

డోన్ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.16కోట్లతో గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీటిని సరఫరా చేస్తే అది తమ ఘనకార్యమని కోట్ల కుటుంబీకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మంత్రి బుగ్గన విమర్శించారు. ఏపీ గురుకుల, మోడల్, కస్తూర్బా, అవుట్‌డోర్ స్టేడియం లాంటి వాటితో పాటు పేదలకు 3వేల ఇళ్లు మంజూరు చేసిన ఘనత కూడా వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్న విషయాన్ని కోట్ల కుటుంబీకులు గుర్తుంచుకోవాలన్నారు.

త్వరలోనే శుద్ధజలం

రూ.361 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి శుద్ధజలాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్వరలోనే సరఫరా చేస్తామని మంత్రి బుగ్గన వెల్లడించారు. నియోజకవర్గంలో అన్ని దేవాలయాలను పునర్నిర్మించడం, ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడం, పార్కులు, నగరవనాలు, అండర్ పాస్ బ్రిడ్జిలు, క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియంలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, కొత్తపల్లె సర్పంచ్ శ్రీవిద్య, కోఆప్షన్ సభ్యులు హుసేన్, ఎంపీటీసీ ఓబులేసు, ఉంగరానిగుండ్ల సర్పంచ్ శాంతమ్మ, సీసంగుంతల సర్పంచ్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.







మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మల్లెంపల్లెకు చెందిన టీడీపీ నాయకులు, వైఎస్సార్‌సీపీలో చేరిన డోన్ శ్రీనివాసనగర్ టీడీపీ కార్యకర్తలతో మంత్రి, వైఎస్సార్‌సీపీలో చేరిన ఇందిరాంపల్లె టీడీపీ కార్యకర్తలు

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు

డోన్ : వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. మంగళవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన 200 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి స్వగృహంలో పట్టణంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన అమకతాడు శేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధారా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో మాబు, మౌలాలి, బాషా, నాగరాజు, రఫీ, గోవిందు, అన్వర్, నూర్, ఎల్లప్ప, శ్రీను, కాంతు, రాజు, మాబు, అర్షద్, అక్బర్, నూర్ బాషా, మస్తాన్, రవి, షబ్బీర్, రంగడు, ఆచారి, జాని, రాఘవ, మాసుంబీ, హరీఫా, శిరీషా, సఫా, సలీమా, రంగమ్మ, సాలమ్మ, రఫి, రాణి, భాను, ఫాతిమా, సుగుణ, సఖియా, షమీమా, మద్దిలేటి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన మల్లెంపల్లె గ్రామస్తులు...

మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, సర్పంచ్ గంగప్పల ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి బుగ్గన స్వగృహంలో మల్లెంపల్లె గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో ఎల్ఐపీ క్రిష్ణన్న, గోరంట్ల, పెద్దకిట్టు, చిన్న మాదన్న, శంకర్, పెద్దమాదన్న, రమేష్, ఎర్రన్న, మహేష్, మల్లేష్, రంగస్వామి, నూరప్ప, సుంకన్న, మాదులు, మాదన్న, బజారి, చిన్న మాదన్న, మల్లికార్జున, షేక్షావలి, మధు, కొట్టం సుంకన్న, గోపి, శేఖర్, మాధవక్రిష్ణ, వెంకట్రాముడు, ఉగాది రాముడు, సుధాకర్, ప్రతాప్, అశోక్, గోరంట్ల, చిన్నమద్ది, శంకర్ తదితరులు ఉన్నారు.

ఇందిరాంపల్లె టీడీపీ కార్యకర్తల చేరిక....

వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్షావలి ఆధ్వర్యంలో ఇందిరాంపల్లె గ్రామానికి చెందిన 8 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి బుగ్గన సమక్షంలో గ్రామానికి చెందిన ముల్ల పెద్ద ఇమాంసా, నజీర్‌బాషా, ఫకృద్దీన్, ఇమాంసాహెబ్, దూద్‌పీరా, శేషావలి, చిన్న ఇమాంసాహెబ్, చికెన్ ఇమాంబాషా తదితరులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.

వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించండి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని ధర్మవరం, కోట్లవారిపల్లి గ్రామాలలో మంగళవారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్‌కు ఓటు వేసి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ సింగల్ విండో చైర్మన్ సోమేష్ యాదవ్, బొబ్బల శివరాంరెడ్డి, బుగ్గన్న జయచంద్రారెడ్డి, ధర్మవరం వైఎస్సార్ సీపీ నాయకులు గొల్ల శ్రీనివాసులుయాదవ్, అనుములతిమ్మారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, విక్రంరెడ్డి, శ్రీరాములు, రంగనాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టండి

డోన్ : ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు సీఎం జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 9, 10వ వార్డులలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, యువజన విభాగం అధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్ధన్, కౌన్సిలర్లు మౌళాబీ, ఫాతిమాబీ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, వెంకట్రాముడు, సుంకన్న, నాయకులు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, ఫారెస్ట్ మౌళాలి, మిట్టా రవికుమార్, హుసేన్, డీలర్ క్రిష్ణ, అబ్దుల్లా, బండల ఈశ్వరయ్య, రాజేష్, లడ్డు, గౌస్, సయ్యద్, వేణు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానికి న్యాయవాదుల మద్దతు





ఎమ్మెల్యే కాటసానిని సన్మానిస్తున్న న్యాయవాదులు, ఎమ్మెల్యేతో క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పాస్టర్లు

బనగానపల్లె రూరల్ : సీనియర్ న్యాయవాది, ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్ ఆధ్వర్యంలో బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో న్యాయవాదుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే న్యాయవాదులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బనగానపల్లెలో నూతన కోర్టు భవనం నిర్మించాలని, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇంటి స్థలాలతో కేటాయించడంతో పాటు గృహాలు నిర్మిస్తామని, అవసరమైతే స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ ధరకే శాశ్వత పట్టాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. న్యాయవాదులు వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఎమ్మెల్యే కాటసానిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రఘురామిరెడ్డి, ప్రసాద్, జెమ్స్, శ్రీనివాసమూర్తి, ప్రకాష్‌రెడ్డి, అల్లావుద్దిన్, ముజాఫర్‌హుస్సేన్, శ్రీనివాసులు, రాజాకుల్లాయి, విక్రమ్, ఇర్ఫాన్, అబ్బాస్, ముజాహిద్‌హుస్సేన్, మహమ్మదరఫీ, సయ్యద్ అబ్బాస్‌హుస్సేన్, పల్లెబాబు, షేక్షావలి, ఏసేబు, సయ్యద్‌అబ్బాస్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, ఇబ్రహీం మరికొందరు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానికి క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పాస్టర్ల మద్దతు

బనగానపల్లె : క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పాస్టర్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మద్దతు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం కాటసానిని కలిసిన పాస్టర్లు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యేగా కాటసానితోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తామని పాస్టర్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లకు ఎమ్మెల్యే కాటసాని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల అధ్యక్షుడు ఏలియా, వర్కింగ్ ప్రసిడెంట్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



కోవెలకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాసనాయక్

కోవెలకుంట్ల: సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరలా పట్టం కట్టాలని ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎరుకలి కాలనీల్లో ఎస్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధయ్య, కాకి ప్రసాద్, కాకి మహేష్, నాగేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ఇంటింటి ప్రచారం





కల్వటాలలో ప్రచారం చేస్తున్న ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, చింతలాయిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న గుర్విరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం విస్తృతం చేశారు. మంగళవారం కల్వటాల, నందిపాడులో కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి, చింతలాయిపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్ ఐదేళ్ల పరిపాలనలో జరిగిన మేలు గురించి ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ రామాంజనేయులు, నాయకులు కామిని తిమ్మారెడ్డి, లాయర్ గోపాల్, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, నాగేశ్వరరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయం



జూనూతల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: పేదలందరికీ న్యాయం చేసిన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని జూనూతలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన కాటసాని రామిరెడ్డి పోచా బ్రహ్మానందరెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపిద్దామని అభ్యర్థించారు.

బాలిక అదృశ్యం కేసు నమోదు

బేతంచెర్ల: తన కుమార్తె అదృశమైందని మండల పరిధిలోని ఎం, పేండేకల్లు గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం పోలీసులను ఆశ్రయించాడు. బాలిక సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకి తెలియలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : ప్రతి కుటుంబానికి మంచి చేసిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని బత్తులూరుపాడులో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు అంబటిరవి కుమార్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు ఏ శంకర్‌రెడ్డి, వై శంకర్‌రెడ్డి, పీ నాగేశ్వరరెడ్డి, చౌడేశ్వరరెడ్డి, కె నాగేశ్వరరెడ్డి, ఏ గిరినాథ్‌రెడ్డి, ఏ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంపై అవగాహన కల్పించాలి

బనగానపల్లె : ప్రతి ఇంటికి వెళ్లి ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన తనయుడు కాటసాని ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ కన్వీనర్లకు సూచించారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో మంగళవారం నిర్వహించిన ఈవీఎంల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. ఫ్యాన్ గుర్తు, ఈవీఎంపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని చెప్పారు.

జగనన్న ప్రభుత్వాన్ని దీవించండి



తేరువీధిలో ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ

అవుకు: పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రం అవుకులో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ముందుగా శ్రీభూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సతీమణి దుగ్గిరెడ్డి అనితా రెడ్డిల ఆధ్వర్యంలో వారు వివిధ కాలనీల్లో పర్యటించగా మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి, అవుకు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు వాయునంద గౌడ్, వలి, నాగేషు, మామిళ్ల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన బత్తులూరుపాడు టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సంజామల మండలం, నట్లకొత్తూరు గ్రామస్తులు

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని బత్తులూరుపాడు గ్రామం టీడీపీ నాయకులు మంగళవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లె నాగేశ్వరరెడ్డి, కురువరామకృష్ణ, పుచ్చపవన్‌కుమార్‌రెడ్డి, పుచ్చ యుగందర్‌రెడ్డి, యాదుల అచ్చుత్‌రెడ్డి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్‌రెడ్డి, నాయకులు అంబటిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నట్లకొత్తూరు గ్రామ టీడీపీ నాయకుల చేరిక...

బనగానపల్లె రూరల్ : సంజామల మండలం నట్లకొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కాటసాని స్థానిక స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో బండి మహేశ్వరరెడ్డి, ఉప్పులూరు నాగేశ్వరరెడ్డి అశోకరెడ్డి, యాతంపుల్లారెడ్డి తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో నట్లకొత్తూరు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాదరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం





కొలుములపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, కొత్తపేట కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

బేతంచెర్ల: వైఎస్సార్ సీపీతోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం సాధ్యం అని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొలుములపల్లెలో సర్పంచ్ చిన్న మద్దమ్మ, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు ఇబ్రహీం, సునీల్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన, పోచాలను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

బేతంచెర్ల పట్టణంలో

పట్టణంలోని కొత్తపేట పాత పోస్టాఫీస్ లైన్, శ్రీనగర్ కాలనీల్లో ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, నాయకులు దస్తగిరి, వలీబాషా, ఆజాం, సయ్యద్, సలీం, సంధానీ, ఫీరా, ఇస్మాయిల్, మగ్బుల్, అల్తాఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, బ్రహ్మారెడ్డి, చంద్రశేఖరయ్య, కృష్ణ యాదవ్, దేవుడు, మద్దయ్య ,ఎద్దులన్న, తిమ్మన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కూటమికి ఓటమి తథ్యం



కోవెలకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న లాయర్‌బాబు, శశికళారెడ్డి

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటమి తథ్యమని మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకురాలు శశికళారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మాడవ వార్డులో మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, వార్డుమెంబర్ అమీర్, మాజీ వార్డుమెంబర్, మైనార్టీ నాయకుడు అక్బర్‌బాషాతో కలిసి వారు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మున్నా, మధు, శేఖర్, బాలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

అవుకు: మండల కేంద్రం అవుకులో తేదేపాకు భారీ షాక్ తగిలింది. ఈబీసీ కాలనీలోని టీడీపీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గోపు లక్ష్మీనరసమ్మ, సుబ్బలక్ష్మి, మంగలి రమాదేవి, లక్ష్మీదేవి, అబ్బోల అంజలి, హుస్సేన్ బీ, చిన్న హుస్సేన్ బీ, జయమ్మ , సామన్నగారి మాదవి, నాగరి లక్ష్మీదేవి, శివ, దేవ కుమారి, ఆదిలక్ష్మి, బాలకేశాలు, గగ్గెర గుర్రమ్మ, లక్ష్మీదేవి, మాసూం ఈశ్వరమ్మ, చాకలి రామేశ్వరమ్మలకు పార్టీ కండువాలు సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అవుకు పట్టణ బలిజసంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు వాయునంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన అవుకు ఈబీసీ కాలనీ వాసులు